ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425    www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి -01  సంచిక - 217  శనివారం 30 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# ఎన్డీఏ కూటమిని ఓడించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలి: సీఎం జగన్



**ఆంధ్ర ప్రగతి/కర్నూలు మార్చి 29:** రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా కలిసి ఎన్డీఏ కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని సీఎం జగన్ అన్నారు. వైసీపీని ఓడించేందుకు వారు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ కూటమిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.కర్నూలు బహిరంగ సభలో సీఎం జగన్ టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిపై విరుచుకుపడ్డారు. మే 13వ తేదీన కురుక్షేత్రం జరగబోతోందని అన్నారు. ఈ కురుక్షేత్రంలో తనని ఓడించడానికి పెత్తందార్లందరూ ఏకమయ్యారని.. అయితే వారిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని జగన్ పిలుపునిచ్చారు. తనని ఎలా ఓడించాలని వారు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.తాము అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో విద్యారంగంలో కనివినీ ఎరుగని విధంగా మార్పులు తీసుకువచ్చామన్నారు. పిల్లల చేతికి ట్యాబ్ లు అందించామన్నారు. పిల్లలు బడిబాట పట్టేలా మరే ఇతర పనులకు వెళ్లకుండా ఉండేందుకు.. అమ్మ ఒడి పథకాన్ని తీసుకువచ్చామన్నారు. ఇంతే కాకుండా రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం తీసుకువచ్చామని తెలిపారు.జెండాలను జతకట్టే వారిని ఓడించేందుకు సిద్ధమా అంటూ వివరాలు 2లో

## వైసీపీకి షాక్.. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిడిపిలో చేరిక



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 29:** అయ్యా జగన్ రెడ్డి. నీకో దండం...నీ పార్టీకి 100 దండాలు, నువ్విచ్చిన ఎమ్మెల్యే సీటుకు 1000 దండాలు అని చెప్పి వైసీపీ లోని ముఖ్య నాయకులతో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న చిలకలూరిపేట అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి మల్లెల రాజేష్ నాయుడు,2024 ఎన్నికలకు జగన్మోహన్ రెడ్డి చిలకలూరిపేట అభ్యర్థిగా మల్లెల రాజేష్ నాయుడు ను అనౌన్స్ చేశాడు.ఉత్సాహంగా పోటీ చేద్దామనుకున్న మల్లెల రాజేష్ నాయుడుకు గ్రౌండ్ రియాలిటీ అర్థం అయ్యింది.వెంటనే జగన్ మోహన్ రెడ్డి ని ఉద్దేశించి నువ్వు వద్దు నీ పార్టీ వద్దు నీ టికెట్ వద్దు అని చిలకలూరిపేట వైసీపీ ముఖ్యనాయకులతో తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు.

## ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థిగా రఘురామ..?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 29:** మరి కొన్ని రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇప్పటికే దాదాపు కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు తమ అభ్యర్థుల లిస్ట్ ప్రకటించాయి.తాజాగా టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి కూడా అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ లను వెల్లడిచింది. అయితే కూటమి నేతల మరో సారి చర్చమైదలైంది. నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుని ఎన్నికల బరిలో దింపేందుకు కూటమి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజును కూటమి తమ అభ్యర్థిగా పోటీలో దించనున్నట్లు టాక్. ప్రస్తుతం టీడీపీ–జనసేన–బీజేపీ అధిష్ఠానం దీనిపై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రఘురామ కృష్ణరాజు విషయంలో కూటమి ఏదో ఒక నిర్ణయం తీసుకోనుంది.ఈ నేపథ్యంలో రఘురామ కృష్ణరాజు ఎన్నికల బరిలో ఉండడం ఖాయమని రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే కూటమి ఇప్పిటికే రాష్ట్రంలోని అన్ని ఎంపీ, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. దీంతో రఘురామ కృష్ణరాజు ఎంపీగా పోటీ చేస్తారా..? వివరాలు 2లో

## జగన్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు మీరు సిద్ధమా..?



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె/కదిరి, మార్చి 29:** ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రచార యాత్రలు జోరందుకున్నాయి. నిన్నమొన్నటి వరకు చిత్తూరు జిల్లాలో పర్యటించిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రస్తుతం కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్నారు.రాజ బనగానపల్లె?లో ప్రజా గళం సభలో చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి ఎన్డీయేతో జట్టుకట్టామన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడే ఎమ్మార్పీఎస్ కూడా కలిసింది తమతో కలిసిందని పేర్కొన్నారు. క్రీస్తుశకం ఎలాగో తెలుగుదేశం శకం కూడా అలాగే అంటూ టీడీపీ 42 ఏళ్లు పూర్తిచేసుకుందని పార్టీ ప్రస్థానాన్ని వివరించారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్నదే తన సంకల్పంగా చెప్పారు చంద్రబాబు. సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తన లక్ష్యమన్నారు.విద్యుత్ సంస్కరణలు, టెక్నాలజి టీడీపీ చలువే అని కొనియాడారారు. గోదావరి జలాలు రాయలసీమకు తెచ్చి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నదే తమ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిందని విమర్శిచారు. పేదలకు అండగా ఉంటాం, వారికోసమే పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే తెలుగు జాతికి గుర్తింపురావాలని తెలిపారు. టీడీపీ ఏమి చేసిందన్న జగన్ ప్రశ్నకు సమాధానమిస్తా అయితే జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారో మీరు చెబుతారా అంటూ వైసీపీకి సవాల్ విసిరారు. సీఎం ఇచ్చేది పది రూపాయలు అయితే దోచేది 100 రూపాయలు అని ఆరోపించారు. ఈ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయింది. దీనికి కారణం ఇసుక కృత్రిమ కొరత అని తెలిపారు.వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించడానికి తాను వచ్చానన్నారు. అయితే జగన్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు మీరు సిద్ధమా అని ప్రజలను ప్రశ్నించారు. జగన్ సభలకు కూలి ఇచ్చి ప్రజలను తీసుకువెళ్లారని ఆరోపించారు. ప్రజాలను ఆదుకోవడం నా మార్కు అయితే.. జనాలను మోసం చేయడం జగన్ మార్కు అంటూ తీవ్రంగా విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను తీసేయనని, ద్రోహం చేస్తే వదిలిపెట్టనని హెచ్చరించారు. చదువుకున్న వాలంటీర్లకు స్కిల్ డెవలప్?మెంట్ చేసి రూ.50 వేలు జీతం వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ, జనసేన, టీడీపీల కలయిక భావితరాల కోసం అని వివరించారు. ఎన్డీయేలో ముస్లిం సోదరులకు అన్యాయం జరగదు.. గతంలో రెండు సార్లు ఎన్డీయేలో ఉన్నపుడు ముస్లింలకు అన్యాయం జరిగిందా అని అడిగారు.రాజ బనగానపల్లె?లో ప్రజా గళం సభలో చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి ఎన్డీయేతో జట్టుకట్టామన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడే ఎమ్మార్పీఎస్ కూడా కలిసింది తమతో కలిసిందని పేర్కొన్నారు. క్రీస్తుశకం ఎలాగో తెలుగుదేశం శకం కూడా అలాగే అంటూ టీడీపీ 42 ఏళ్లు పూర్తిచేసుకుందని పార్టీ ప్రస్థానాన్ని వివరించారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్నదే తన సంకల్పంగా చెప్పారు చంద్రబాబు. సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తన లక్ష్యమన్నారు.విద్యుత్ సంస్కరణలు, టెక్నాలజి టీడీపీ చలువే అని కొనియాడారారు. గోదావరి జలాలు రాయలసీమకు తెచ్చి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నదే తమ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిందని విమర్శిచారు. పేదలకు అండగా ఉంటాం, వారికోసమే పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే తెలుగు జాతికి గుర్తింపురావాలని తెలిపారు. వివరాలు 2లో

## పంతం నెగ్గించుకున్న మాజీ మంత్రులు..!





**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 29:** ఎట్టకేలకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ఫైనల్ జాబితాను శుక్రవారం విడుదల చేసింది టీడీపీ. చివరి వరకు పట్టుబట్టిన చీపురుపల్లి నుంచి మాజీ మంత్రి కళా వెంకటరావు, భీమిలి నుంచి గంటా శ్రీనివాసరావులకు చోటు దక్కింది.వైసీపీకి రాజీనామా చేసిన మాజీమంత్రి గుమ్మనూరు జయరామ్‌కు గుంతకల్లు నుంచి బరిలోకి దిగుతున్నారు. పాడేరు నుంచి కిల్లు వెంకటరమేష్ నాయుడు, దర్శి నుంచి గొట్టిపాటి లక్ష్మి, రాజంపేట నుంచి సుగవాసి సుబ్రహ్మణ్యం, ఆలూరు నుంచి వీరభద్రగౌడ్ సీటు లభించింది. అనంతపురం అర్బన్ నుంచి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ చోటు కల్పించింది. అక్కడ ప్రభాకర్ చౌదరికి నిరాశే ఎదురైంది. అలాగే కదిరి నుంచి కందికుంట వెంకటప్రసాద్ బరిలో ఉండనున్నారు.ఇక పార్లమెంట్ అభ్యర్థుల విషయానికొస్తే.. విజయనగరం నుంచి కలిశెట్టి అప్పలనాయుడు, ఒంగోలు నుంచి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అనంతపురం నుంచి అంబికా లక్ష్మీనారాయణ, కడప నుంచి భూపేశ్‌రెడ్డిలకు సీట్లు దక్కాయి.

## జనసేనకు బాలకృష్ణ గుడ్ బై..!!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి 29:** జనసేన పార్టీకి పితాని బాలకృష్ణ గుడ్ బై చెప్పారని తెలుస్తోంది. ఈ మేరకు జనసేన పార్టీతో పాటు పదవికి పితాని బాలకృష్ణ రాజీనామా చేశారని సమాచారం. ఈ క్రమంలోనే రేపు ఆయన వైసీపీ గూటికి చేరనున్నారు. సీఎం వైఎస్ జగన్ సమక్షంలో పితాని బాలకృష్ణ వైసీపీ కండువా కప్పుకోనున్నారని సమాచారం. అయితే తనకు జనసేన పార్టీ అన్యాయం చేసిందని పితాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జనసేనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న



ఆయన పార్టీకి రాజీనామా చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎన్నికల వేళ బ్యాంకు ఖాతాల స్తంభన

**ఆంధ్ర ప్రగతి/నెల్లూరు,మార్చి29:** ఎన్నికలు సమీపిస్తున్నవేళ నెల్లూరు మాజీమంత్రి టీడీపీ నేత నారాయణకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. తాజాగా నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ బ్యాంక్ ఖాతాలను పోలీసులు ఫ్రీజ్ చేశారు. ఈ మేరకు నెల్లూరు పోలీసులు ఆయా బ్యాంకులకు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, ఖైరతాబాద్ శాఖల్లో ఉన్న నాలుగు ఖాతాలను స్తంభింపజేసినట్టు తెలుస్తోంది. మార్చి నాలుగున నెల్లూరు టీడీపీ నగర అభ్యర్థి నారాయణ అనుచరుల ఇళ్లలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో దాదాపు కోటి 81 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పునీత్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. నారాయణ విద్యాసంస్థలతో ఎన్‌స్పిరా చేసుకున్న ఒప్పందం ప్రకారం 20 కోట్ల మేరా వాహనాలను కొనుగోలు చేశారు. ఇన్వాయిస్ నారాయణ



ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో తీసుకోవడంతోపాటు ఆ సంస్థ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించడంతో అవకతవకలకు పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు.దీనిపై నెల్లూరు జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. అదేరోజు తొమ్మిది ఖాతాలను స్తంభింపచేశారు. దీనిపై కోర్టుకు వెళ్లి స్టే ఆర్డరు తెచ్చుకున్నారు. అయితే నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించి మరో నాలుగు ఖాతాలను నిలుపుద చేయాలని బ్యాంకు అధికారులకు నెల్లూరు పోలీసులు లేఖ రాయడంతో వాటిని ఫ్రీజ్ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు అధికారి తెలిపారు. నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి అనుబంధంగా ఎన్‌స్పిరా సంస్థ ఉంది. తొమ్మిదేళ్ల నుంచి సేవలు అందిస్తోంది. ఆ సంస్థకు నారాయణ అల్లుడు పునీత్ డైరెక్టర్‌గా ఉన్నారు. అలాగే నారాయణ సంస్థకూ ఆయనే డైరెక్టర్. మరోవైపు మద్దతుదారులు మాత్రం ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తోందని మండిపడుతున్నారు.

# పెళ్లింట అంతులేని విషాదం

**- పెళ్లి కూతురి తల్లి, అన్న, బంధువు మృతి**
**- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు**

**ఆంధ్ర ప్రగతి/శ్రీపొట్టి శ్రీరాములు,మార్చి29:** రోడ్డు ప్రమాదం పెళ్లింట అంతులేని విషాదాన్ని నింపింది. వివరాలు.. కందుకూరు పట్టణంలోని విప్ప గుంటలో నివాసముంటున్న రాయని అరుణ (50), రమణయ్య భార్యాభర్తలు. రమణయ్య సుమారు 20 ఏళ్ల క్రితం భార్యతో విభేదించి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆమె కోవూరు రోడ్డులో టిఫిన్ దుకాణాన్ని నిర్వహించుకుంటూ తన ఇద్దరి పిల్లలను పెంచి పెద్ద చేశారు. ఈ క్రమంలో కుమార్తె స్రవంతికి తెలంగాణలోని ఖమ్మం జిల్లా పాల్వంచకు చెందిన అశేష్ అనే యువకుడితో వివాహం నిశ్చయమైంది. పాల్వంచలోని వరుడి ఇంట్లో బుధవారం రాత్రి ఘనంగా పెళ్లి జరిగింది. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో అరుణతో పాటు కుమారుడు వేణుగోపాల్, మేనల్లుడు వినోద్, అతని భార్య తల్లపనేని దివ్య (30), వారి కుమారుడు మణి, మరో బంధువు గుల్లాపల్లి శ్రావణి (22) కలిసి కారులో కందుకూరు బయల్దేరారు. వాహనాన్ని వేణుగోపాల్ నడిపారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో సూరారెడ్డిపాళెం వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టింది. ప్రమాదంలో అరుణ, దివ్య, శ్రావణి అక్కడికక్కడే మృతి చెందగా.. వేణుగోపాల్, వినోద్, మణి తీవ్రంగా గాయపడ్డారు. ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వీరు చికిత్స పొందుతున్నారు.అప్పటి వరకు పెళ్లిలో ఆనందంగా గడిపిన వారు అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. తల్లి, బంధువులు రోడ్డు ప్రమాదంలో మరణించారనే వార్త తెలిసి కొత్త పెళ్లి కూతురు స్రవంతి కన్నీరుమున్నీరయ్యారు. దివ్య భర్త వినోద్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త, తన ఐదేళ్ల కుమారుడు మణితో కలిసి అక్కడే నివాసం ఉంటున్నారు. మేనత్త కుమార్తె వివాహం కావడంతో వినోద్ కుటుంబంతో కలిసి రెండు రోజుల క్రితమే కందుకూరొచ్చారు. అయితే ఊహించని ప్రమాదంలో దివ్య మృతి చెందారు.పెళ్లి కోసమే హైదరాబాద్ నుంచి వచ్చిన శ్రావణి మృతి చెందడం తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మికి మింగుడు పడని ఘటనగా మారింది. శ్రావణి కుటుంబం చాలా కాలంగా హైదరాబాద్‌లో ఉంటోంది. డిగ్రీ పూర్తి చేసిన ఆమె ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. స్రవంతి పెళ్లి కోసమని శ్రావణి కందుకూరు వచ్చారు. ఇక స్రవంతి సొంత అన్న వేణుగోపాల్ కొద్దిరోజులుగా పెళ్లి పనులతో తీరిక లేకుండా గడుపుతున్నారు. విశ్రాంతి తీసుకోకుండా అర్ధరాత్రి కారు డ్రైవింగ్ చేస్తూ రావడం.. నిద్రమత్తు కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని బంధువులు చెబుతున్నారు. అటు తల్లిని కోల్పోయి, ఇటు అన్న హాస్పిటల్ పాలవడంతో స్రవంతి రోదన వర్ణనాతీతంగా ఉంది. మృతదేహాలను గుర్రవారంపాళెం సమీపంలోని శ్మశానంలో ఖననం చేశారు. అక్కడికి పెద్ద ఎత్తున బంధువులు చేరుకున్నారు.

# లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు షాక్

**- కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఐటీ నోటీసులు**
**- 1,700 కోట్ల చెల్లించాలంటూ నోటీసు**
**- దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపు**
**- ముమ్మాటికీ అప్రజాస్వామిక చర్యే**
**- కాంగ్రెస్ అడ్వకేట్, ఎంపీ వివేక్ తంఖా**

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ,మార్చి29:** లోక్‌సభ ఎన్నికల వేళ ఐటీ వ్యవహారం కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడటం లేదు. ఈ అంశంలో ఆ పార్టీకి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి ఐటీ శాఖ మరోసారి నోటీసులు ఇచ్చింది. నోటీసుల విషయాన్ని కాంగ్రెస్ అడ్వకేట్, ఎంపీ వివేక్ తంఖా శుక్రవారం తెలిపారు. తమపై ఐటీ శాఖ ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. వెంటనే ఆ పార్టీకి నోటీసులు ఇచ్చింది ఐటీ శాఖ. 2017-18 నుంచి 2020-21 వరకు సంబంధించిన పెనాల్టీ, వడ్డీ కలిసి 1700 కోట్ల రూపాయలను తేల్చింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. నేరుగా నోటీసులు ఇవ్వడంపై ఎంపీ వివేక్ తంఖా మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామిక చర్యగా వర్ణించారు. ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులు గురిచేయడానికి మోదీ సర్కార్ ప్లాన్ చేసినట్టు దుయ్యబట్టారు. దీనిపై చట్టపరంగా ఫైట్ చేస్తామన్నారు. ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటీ అధికారుల వద్ద ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. గతంలోనూ 2014 నుంచి 2017 వరకు సంబంధించిన ఐటీ వ్యవహారాలపై న్యాయ స్థానం తిరస్కరించింది. ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి దాదాపు 135 కోట్ల రూపాయలను రికవరీ చేసుకుంది ఐటీ విభాగం. ఐటీ శాఖ నోటీసులపై కాంగ్రెస్ మండిపడుతోంది. సార్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆ పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. తమపై ఐటీ చర్యలను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే.. కాంగ్రెస్‌కు ఐటీ నోటీసులు జారీ చేసింది. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1823 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఎన్నికల్లో డబ్బు లేదని ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్న సమయంలో మరోసారి ఐటీ నోటీసులు ఇవ్వడంపై సీనియర్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐటీ శాఖ నోటీసులను నిరసిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిరసనలకు పిలుపునిచ్చింది. శనివారం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనలు చేపట్టాలని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ. వేణుగోపాల్ పిలుపునిచ్చారు. అన్ని రాష్ట్ర విభాగాలను కోరారు. పీసీసీ ప్రధాన కార్యాలయాల దగ్గర, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయాల దగ్గర ధర్నా చేయాలని అధిష్టానం ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని ఆర్థికంగా దెబ్బతీసేందుకే కేంద్రం ఇలా పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతోందని కాంగ్రెస్ మండిపడింది.

# మందకృష్ణ మాదిగకు వ్యతిరేకంగా మాదిగ సంఘాల సమావేశం

**ఆంధ్ర ప్రగతి/విజయవాడ,మార్చి29:** ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పంచాయితీ షురూ అయ్యింది. మాదిగ వర్సస్ మాదిగ వివాదం రాజుకుంటోంది. కూటమి అభ్యర్థులకు ఓట్లు వెయ్యాలంటూ పిలుపు నిచ్చిన మందకృష్ణ మాదిగ తీరును తీవ్రంగా తప్పుబడుతున్నాయి. పలు మాదిగ సంఘాలు. మందకృష్ణ మాదిగకు వ్యతిరేకంగా సమావేశమైన ఏకగ్రీవ తీర్మానం చేశాయి. 25 మాదిగ సంఘాలు..వర్గీకరణ పేరుతో ఇంకా ఎంతకాలం మోసం చేస్తారని ప్రశ్నించాయి. ఇటీవల టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుతో పాటు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరితో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమావేశమయ్యారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికే తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. వర్గీకరణ విషయంలో మాదిగలను జగన్ మోసం చేశారని ఆరోపించిన మందకృష్ణ.. టీడీపీ అధికారంలో రాగానే తొలి అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణకు అనుకూలంగా బిల్లు పెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. మాదిగలంతా కూటమి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అయితే కూటమి పార్టీలకు ఓట్లు వెయ్యాలంటూ మందకృష్ణ మాదిగ పిలుపు నివ్వడానికి ఇతర మాదిగ సంఘాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. మంద కృష్ణ మాదిగకు కౌంటర్‌గా విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన 25 మాదిగ సంఘాలు..వచ్చే ఎన్నికల్లో జగన్‌కే తమ మద్దతు అని స్పష్టం చేశాయి. వర్గీకరణ పేరుతో చంద్రబాబు, మందకృష్ణలు 30 ఏళ్లుగా మాదిగలను మోసం చేస్తున్నారని.. ఎస్సీ వర్గీకరణ ద్వారా 22 వేల ఉద్యోగాలొచ్చాయనేది పచ్చి అబద్ధమని మాదిగ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వందమంది మాదిగల్లో పది మందికి మాత్రమే లబ్ధి జరిగేదని.. సీఎం జగన్ హయాంలో వందకి తొంబై కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. మాదిగల ఆత్మ గౌరవాన్ని టీడీపీకి తాకట్టు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న నేతలు.. తమకు మేలు చేసిన జగన్ ప్రభుత్వానికి ఎన్నికల్లో మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు.మందకృష్ణ మాదిగ మద్దతిచ్చిన బీజేపీ ప్రభుత్వం..వర్గీకరణ బిల్లును ఎందుకు ఆమోదించలేకపోయిందని ప్రశ్నిస్తున్నారు ఏపీ మాదిగ సంఘం నేతలు. టీడీపీకి అనుకూలంగా మందకృష్ణ ఎత్తుగడలను తిప్పికొడతామన్నారు. ఈ నెల 30న మందకృష్ణ మాదిగ తలపెట్టిన సమావేశాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మరి ఏపీలో ఈ మాదిగ వర్సస్ మాదిగ పంచాయితీ ఎంతవరకూ వెళ్తుందో చూడాలి.

## చీపురుపల్లిలో కిమిడి నాగార్జున రాజీనామా

**ఆంధ్ర ప్రగతి/చీపురుపల్లి,మార్చి29:** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ మధ్య పొత్తు ఏర్పడిన నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ టికెట్ కేటాయించలేక ఈ మూడు పార్టీలు అసంతృప్త జ్వాలలను ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోన్న తరుణంలో తెలుగుదేశం పార్టీకి షాక్ తగిలింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి టీడీపీ ఇంచార్జి, జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి కిమిడి నాగార్జున రాజీనామా చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీడీపీ నుంచి కిమిడి నాగార్జున టికెట్ ఆశించారు. టికెట్ దక్కకపోవడంతో మనస్తాపం చెందిన నాగార్జున ఈ నిర్ణయం తీసుకున్నారు.చీపురుపల్లి సీటును కిమిడి కళా వెంకట్రావుకు అధిష్టానం కేటాయించింది. దీంతోనే ఆయన మనస్తాపానికి గురయ్యారు. గత ఐదేళ్లుగా చీపురుపల్లి ఇంఛార్జిగా కిమిడి నాగార్జున ఉన్నారు. పార్టీ బలోపేతం కోసం ఆయన కృషి చేశారు. 2019లో చీపురుపల్లి నుంచి బొత్సపై పోటీ చేసి నాగార్జున ఓటమి పాలయ్యారు. కిమిడి నాగార్జునకు సీటు రాకపోవ దంతో కార్యకర్తలు , ఆయన అభిమానులు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఉన్న బ్యానర్లను పీకి బయటపడేశారు. టీడీపీ ఫ్లెక్సీలను తగలబెట్టారు.

## ఎన్డీఏ కూటమిని ఓడించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలి: సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలను ప్రశ్నించారు. విద్యారంగాన్ని విమర్శించిన టీడీపీ ఓటు వేస్తారా అని ప్రశ్నించారు. పేదలంతా ఓ వైపు.. పెత్తందార్లు అంతా మరో వైపు ఉన్నారని అన్నారు. మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదని.. అలాంటి కూటమి ప్రస్తుతం కుట్రలు చేస్తోందని విమర్శలు చేశారు. పేదలు సొంతింటి కళను నెరవేర్చామని తెలిపారు. మహిళల భద్రత కోసం దిశ యాప్ తీసుకువచ్చామన్నారు. అలాంటి ప్రభుత్వానికి రాఖీ కట్టండి అని కోరారు.మే 13న జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో మంచి చేసే తాను ఓ వైపు ఉంటే.. పెత్తందార్లు మరో వైపు ఉన్నారని అన్నారు. మంచి చేయడం కోసం ప్రజలు వైసీపీకి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో ప్రజలు వైసీపీని గెలిపించాలన్నారు. మొత్తం 200 స్థానాల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థిగా రఘురామ..?

(మొదటి పేజీ తరువాయి)

లేదా అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తారా..? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రస్తుతం రఘురామ కృష్ణరాజు సీటుపై చర్చలు జరుగుతున్నందున దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అయితే శుక్రవారం రఘురామ కృష్ణరాజు తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో తాను తప్పకుండా పోటీ చేసి తీరుతానని.. దానిపై త్వరలోనే స్పష్టత వస్తుందన్నారు. అయితే రఘురామ కృష్ణరాజు గురువారం సీఎం జగన్ కేసులపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. దీంతో జగన్ పై ఒంటరి పోరాటం చేస్తున్న రఘురామ కృష్ణరాజుకు కూటమి తరఫున నరసాపురం టికెట్ ఇవ్వాలని ఆయన అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు మీరు సిద్ధమా..?

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ ఏమి చేసిందన్న జగన్ ప్రశ్నకు సమాధానమిస్తా అయితే జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారో మీరు చెబుతారా అంటూ వైసీపీకి సవాల్ విసిరారు. సీఎం ఇచ్చేది పది రూపాయలు అయితే దోచేది 100 రూపాయలు అని ఆరోపించారు. ఈ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయింది. దీనికి కారణం ఇసుక కృత్రిమ కొరత అని తెలిపారు.వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించడానికి తాను వచ్చానన్నారు. అయితే జగన్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు మీరు సిద్ధమా అని ప్రజలను ప్రశ్నించారు. జగన్ సభలకు కూలి ఇచ్చి ప్రజలను తీసుకువెళ్లారని ఆరోపించారు. ప్రజాలను ఆదుకోవడం నా మార్కు అయితే.. జనాలను మోసం చేయడం జగన్ మార్కు అంటూ తీవ్రంగా విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను తీసేయనని, ద్రోహం చేస్తే వదిలిపెట్టనని హెచ్చరించారు. చదువుకున్న వాలంటీర్లకు స్కిల్ డెవలప్?మెంట్ చేసి రూ.50 వేలు జీతం వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ, జనసేన, టీడీపీల కలయిక భావితరాల కోసం అని వివరించారు. ఎన్డీయేలో ముస్లిం సోదరులకు అన్యాయం జరగదు.. గతంలో రెండు సార్లు ఎన్డీయేలో ఉన్నపుడు ముస్లింలకు అన్యాయం జరిగిందా అని అడిగారు.

## అనపర్తి టీడీపీలో అసంతృప్తి జ్వాలలు

**- హైకమాండ్ నిర్ణయంపై 'నల్లమిల్లి' న్యాయ పోరాటం**

**ఆంధ్ర ప్రగతి/అనపర్తి,మార్చి29:** అనపర్తి టికెట్ వ్యవహారం టీడీపీలో అసంతృప్తి జ్వాలలకు కారణమైంది. అనపర్తి అసెంబ్లీ స్థానం పొత్తులో భాగంగా బీజేపీకి వెళ్లింది. దాంతో అనపర్తి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆయన మద్దతుదారులు ఆందోళనలకు దిగారు. అయితే తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం మహేంద్రవాడ నుండి రామకృష్ణారెడ్డి ప్రజాభిప్రాయ సేకరణ పర్యటన కు అనూహ్య స్పందన లభించింది. రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మమేకమై టిడిపి నన్ను మోసం చేసిందని నేను ఏమి చేయాలని నేరుగా ప్రజల నుండి అభిప్రాయం సేకరించింది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ తనకు జరిగిన అన్యాయనే వివరిస్తూ రామకృష్ణారెడ్డి న్యాయం కోసం నల్లమిల్లి ఎంతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీవీ9తో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యులు మాట్లాడారు.మహేంద్రవాడలో మొదటి రోజు పర్యటనకు అనూహ్యమైన స్పందన వస్తుందని, కార్యకర్తలు కన్నీళ్లు పర్యంతమవుతున్నారని రామకృష్ణారెడ్డి తెలిపారు. జరిగిన అన్యాయం దురదృష్టకరమని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఏ విధంగా నిర్ణయిస్తే ఆ విధంగా ముందుకెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నాన్నాని ఆయన తేల్చి చెప్పారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 29:** గుడ్ ఫ్రైడే పవిత్ర పర్వదినం సందర్భంగా నంద్యాల పట్టణంలోని హెూలీ క్రాస్ కెథడ్రల్ పెద్ద చర్చి నందు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు గురువులు రెవరెండ్ పాల్ రాజురావ్ ప్రార్థన చేసి ఆశీర్వచనాలు అందించారు. క్రీస్తు యొక్క శుభములు, ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరారు.

## టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 29:** నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తన సొంత గ్రామం ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. మల్లెల రాజశేఖర్ గౌడ్ గారు ముస్లింల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాగే ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న వారికి మరియు మల్లెల రాజశేఖర్ గౌడ్ కి ఆ అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మృతికి నివాళులర్పించిన భూమా

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్, మార్చ్ 29:** నంద్యాల మండలం పోలూరు గ్రామ సీనియర్ టీడీపీ నాయకులు గోపి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి హార్ట్ఎటాక్ తో మరణించాడన్న విషయం తెలుసుకున్న నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మా రెడ్డి పోలూరు గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి భాస్కర్ రెడ్డి పార్థివదేహానికి నంద్యాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# నంద్యాలలో జగన్ సభ అట్టర్ ప్లాప్

**- నంద్యాలకు ఏం చేశాడో చెప్పకుండా దాటేసిన జగన్**
**- శిల్పా కుటుంబ పాలనలో నంద్యాల సర్వనాశనం**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 29:** నంద్యాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏం చేశారో చెప్పమని అడుగుతే చెప్పకుండా దాటేసి పోయాడని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. జగన్ చెప్పిన మాటలన్నీ అబద్ధాలే అని నంద్యాలకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని చెప్పిన జగన్ ఈరోజు పరిశ్రమల ఏర్పాటు చేయకుండా ఉపాధి కల్పించడం లేదని, అసలు నంద్యాలకు ఏమన్నా చేసుంటే కదా అని ప్రశ్నించారు ప్రాజెక్టు గాని పరిశ్రమలు గాని ఏర్పాటు చేయడంలో ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు అంతేకాకుండా నంద్యాల సర్వనాశనం కావడానికి శిల్పా కుటుంబమే కారణమని 20 సంవత్సరాల నుంచి మున్సిపాలిటీ తన స్వాధీనంలో పెట్టుకొని కోట్లకు కోట్లు రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. నంద్యాలలో ఉన్న రహదారులకు నా స్థలాలను ఇచ్చానని నువ్వు (శిల్పా ఆ కుటుంబం) ఒక్క సెంట్ అయిన ఇచ్చారా అని ప్రశ్నించారు..? నంద్యాల అభివృద్ధి చెందిందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ హయాంలోనే అని తెలియజేశారు ప్రజలకు నీరు లేక అల్లాడిపోతూ ఉంటే ఈ ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు..? గతంలో కౌన్సిల్ సభ్యులను గొర్రెలలా కొన్నామన్నా మాటను గుర్తు చేస్తూ డబ్బులు , గర్వం ఉన్నాయని అహంతో ప్రజల్ని కూడా గొర్రెల కొంటారా అనే ప్రశ్నించారు ప్రజలు మీ మాటను నమ్మే పరిస్థితులలో లేరని మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో ఏర్పాటు అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రారావు, ఏవిఆర్ ప్రసాద్,తులసి రెడ్డి పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 29:** తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదని తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిందన్నారు నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరిందని మదారాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారన్నారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయిందని నారా లోకేష్ ఆ వెలుగు మసకబారకుండా మరింతగా వన్నె తెస్తున్నారని. దేశంలోనే తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత ఉన్నదని దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో ఉందన్నారు వర్తమాన రాజకీయాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురైనన్ని సవాళ్లు మరే ఇతర పార్టీకి ఎదురుకాలేదని ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లిందన్నారు అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్ఠం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం అన్నారు తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ సొంతం అన్నారు వర్తమాన రాజకీయాల్లో పూటకొక పార్టీ మారుతున్న నాయకులు మనకు తారస పడుతున్నారని అయితే గత 42 సంవత్సరాలుగా రాజకీయ ఒడిదుడుకులు, వత్తిళ్లు, ప్రలోభాలు, బెదిరింపులు కు లొంగకుండా ఒకే పార్టీ లో రాజకీయ ప్రస్థానం సాగిస్తున్న నాయకులు టిడిపిలో పదుల సంఖ్యలో ఉన్నారని అందులో నేను ఒకడినని. ఈ అరుదైన ఘనత మరే ఇతర ప్రాంతీయ పార్టీలోనూ కానరాదన్నారు అంతేగాక క్షేత్ర స్థాయిలోనూ నాలుగు దశాబ్దాలుగా ఏ విధమైన పదవులు ఆశించకుండా పార్టీ పతాకం మోస్తున్న కార్యకర్తలు తెలుగునేల నలుచెరగులా ఉన్నారని, కుల, మత, వయో,లింగ భేదాలకు అతీతంగా వున్న కార్యకర్తల శ్రేణి టిడిపికి రక్షాకవచంగా ఉందన్నారు. టిడిపికి చంద్రబాబు వంటి నాయకుడు తరగని ఆస్తి అని చంద్రబాబు నాయకత్వంలో సుశిక్షితుడైన సైనికుని తరహాలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీ శ్రేణులలో పోరాట స్ఫూర్తి నింపుతున్నారని ఈ విధంగా తెలుగుజాతి చరిత్రపై చెరగని పచ్చబొట్టులా తెలుగుదేశం పార్టీ నిలిచిందన్నారు నేడు నాలుగు దశాబ్దాల ప్రస్థానాన్ని విజయవంతంగా ముగించుకొని 43 వ ఏట అడుగు పెట్టిందన్నారు. అలాగే 2024 మే లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అఖండ మెజారిటీని తీసుకుని వచ్చి నంద్యాల ఎమ్మెల్యేగా భారీ స్థాయిలో గెలిపించుకొని చంద్రబాబుకి బహుమతిగా ఇవ్వాలని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, ఏవీఆర్ ప్రసాద్, తులసి రెడ్డి , కౌన్సిలర్లు జైనాభి , శ్రీదేవి, నాగార్జున, మిద్దె ఉసేన్ , జనసేన సమన్వయకర్త విశ్వనాథ్, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చదలవాడ ఉమేశ్ చంద్ర సేవలు చిరస్మరణీయం

**- సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి/డోన్, మార్చి 29:** డోన్ పట్టణంలో ఫైర్ స్టేషన్ ఆఫీస్ నందు సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎం.రంగస్వామి గౌడ్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి చెందిన పేరు గాంచిన పోలీస్ ఉన్నతోద్యోగి శ్రీ చదలవాడ ఉమేశ్ చంద్ర జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డోన్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎం. రంగస్వామి గౌడ్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి లు మాట్లాడుతూ ప్రతి పోలీసు, అధికారులకు ఆదర్శప్రాయుడు దివంగత ఉమేష్చంద్ర అని వారు పేర్కొన్నారు. అలాగే ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావించే మంచి క్రమశిక్షణ కలిగిన అధికారిగా ఉమేశ్ చంద్ర పేరు తెచ్చుకున్నారు. దుర్మార్గుల తూటాలకు బలైన ఉమేష్ చంద్ర తెలుగు ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచియున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి,డోన్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎం.రంగస్వామి గౌడ్ కొనియాడారు. అలాగే ప్రతి పోలీస్ గుండె లో ఆయన చెరగని ముద్రగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ బి. రంగస్వామి, యల్ ఎఫ్ .రంగస్వామి ఎం.డి.షహెన్ షా, వి. చంద్రశేఖర్, ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనుసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎం. రంగస్వామి గౌడ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## 30వ తేదీ చంద్రబాబు పొద్దుటూరు పర్యటన విజయవంతం చేయండి



**ఆంధ్ర ప్రగతి/పొద్దుటూరు, మార్చి 29:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పొద్దుటూరుకు ఈనెల 30వ తేదీన పర్యటన సందర్భంగా 29వతేదీ శుక్ర వారం ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజులు రెడ్డి అధ్యక్షతన జన సమీకరణ కు సంబంధించి సుదీర్ఘ కార్యాచరణ చేయడం జరిగింది.టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకునిగా నేను ( ఏవిఆర్ ప్రసాద్)పాల్గొని జన సమీకరణకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. చంద్రబాబు పర్యటన విజయవంతం కోసం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో నుంచి భారీగా జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేసి అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, శనివారం ఉదయం పదిగంటల కల్లా శివాలయం సర్కిల్లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా జనం తరలివచ్చేలా ఏర్పాటులు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయడం చేశాము. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి వరదరాజు రెడ్డి కుమారుడు కొండారెడ్డి ఇంకా పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఎప్పుడు జర్నలిస్టులకు అండగా ఉంటుంది

**- నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్,గురు**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,మార్చి 29:** నంద్యాల పట్టణంలోని లో "నేటి రాయలసీమ జర్నలిస్టు "ఎల్జిబిత రాణి" కి గత రెండు రోజుల క్రితం యాక్సిడెంట్ కావడం జరిగింది..ఈ విషయాన్ని సాటి జర్నలిస్టుల ద్వారా తెలుసుకున్న నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, గురు,లు "దేవనగర్ లోని జర్నలిస్ట్ రాణి" గృహానికి వెళ్లి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకొని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. మా వంతుగా 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన నంద్యాల జనసేన నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వండి: ఏపీటీఎఫ్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మే నెలలో జరిగే సాధారణ ఎన్నికల విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి. హృదయరాజు, రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు ఉన్నతాధికారులను కోరారు శుక్రవారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఆరు నెలల లోపు పదవీ విరమణ పొందే ఉపాధ్యాయులకు, చంటి బిడ్డ తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, దీర్ఘకాలంగా వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి. అయితే అటువంటి వారికి కూడా ఎన్నికల విధులకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చారని వారు అన్నారు. నంద్యాల జిల్లాలో శనివారం అన్ని నియోజకవర్గ కేంద్రా



ల్లో ఎన్నికల శిక్షణా తరగతులు జరుగుతున్నాయని దీర్ఘకాలికంగా వాదులతో బాధపడుతున్న వారికి, ఆరు నెలల్లోపు పదవీ విరమణ పొందే వారికి, గర్భిణీ స్త్రీలకు, చంటి పిల్లల తల్లులకు వారి ధృపత్రాలను పరిశీలించి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు వారికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మాధవ స్వామి, కె. సాంబశివుడు మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు మరియు పోలింగ్ సిబ్బందికి మెరుగైన సౌకర్యాలను కల్పించాలని, ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి పంచేటప్పుడు అలాగే ఎన్నికలు ముగిసిన అనంతరం తిరిగి సామాగ్రిని తీసుకునే సమయంలో వీలైనన్ని ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని వారు ఎన్నికల అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా నాయకులు మల్లెల పుల్లయ్య, ఎం. పవన్ కుమార్, ఆవుల మునిస్వామి, మానపాటి రవి, నగిరి వెంకటేశ్వర్లు, గోపాలరావు, మద్దిలేటి, జయరామ్, కృష్ణమూర్తి, నరసింహులు, ప్రతాపరెడ్డి, బాలస్వామి ,గోవర్ధన్, వెంకటరమణ, ఖలీల్, విజయ రమేష్, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జనసేనాని ఎన్నికల ప్రచారం

**- వివిధ నియోజకవర్గాల్లో ప్రచారంకోసం సర్వం సిద్ధం**

**- వివరాలు వెల్లడించిన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్ షెడ్యూల్ ఖరారయ్యింది. పవన్ కళ్యాణ్ పది నియోజకవర్గాలలో జరిగే ఎన్నికల ప్రచారం పాల్గొంటారు. ఈ మేరకు జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 12వరకు పిఠాపురంలో, 3న తెనాలి, 4న నెల్లిమర్ల, 5న అనకాపల్లి, 6న యలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ రూరల్, 9న పిఠాపురం, 10న రాజోలు, 11న పి.గన్నవరం, 12న రాజా నగరం నియోజకవర్గంలో పాల్గొంటారు. ఈ మేరకు ఆయా



నియోజకవర్గాలలో ఉన్న నాయకులు అందరూ సమన్వయం చేసుకుని కార్యక్రమాలు నిర్వహించాలని నాదెండ్ల మనోహర్ కోరారు. పొత్తుల వల్ల కొంతమందికి సీట్లు ఇవ్వలేని పరిస్థితి రావడం వాస్తవమేనని, రాష్ట్రం మంచి కోసం, యువత భవిష్యత్ కోసం పవన్ కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని వాటిని పాటించక తప్పదని కోరారు. రాష్ట్రంలో జరగుతున్న అవినీతి గురించి 8,03, 600 ఫిర్యాదులు వచ్చాయన్న నాదెండ్ల మనోహర్ ఎన్ని చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఒక్కసారి అయినా ఈ కాల్ సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులపై సీఎం, మంత్రులు వివరణ ఇచ్చారా అని నిలదీశారు. పరిపాలనపై శ్రద్ధ చూపించకుండా, పట్టించుకో కుండా సర్టిఫికేట్ ఇచ్చుకుంటారా అని ఫైర్ అయ్యారు. టీచర్ల బదిలీల్లో ఎన్నో వందల కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించారు. అవినీతినిరోధక శాఖ అధికారులు ఇప్పటి వరకు ఎందుకు వాస్తవాలు వెల్లడించలేదో చెప్పాలని నాదెండ్ల డిమాండ్ చేశారు.

# టిడిపి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన

**- భీమిలి నుంచే గంటా పోటీ**

**- చీపురుపల్లిలో బొత్సను ఎదుర్కోనున్న కళా**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి 30:** ఆంధప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతోంది. ఇప్పటి వరకూ టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ప్రకటించగా.. తాజాగా పెండింగ్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థులతో తుది జాబితాను విడుదల చేసింది. ఇందులో ఇప్పటి వరకూ ఉన్న సీనియర్లు, నియోజకవర్గాల మార్పులు, చేర్పులు.. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను అభ్యర్థులుగా హైకమాండ్ ప్రకటించడం జరిగింది. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు భీమిలి నియోజకవర్గం కేటాయించారు. ఆయనను చీపురుపల్లి నుంచి బొత్స మీద పోటీ చేయించాలని చంద్రబాబు భావించారు. కానీ ఆయన అందుకు అంగీకిరంచలేదు. భీమిలీలో పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆ



మేరకు గంటాకు టీడీపీ అధినేత చాన్సిచ్చారు. చీపురుపల్లిలో బొత్స సత్యనారాయణపై పోటీకి ఏపీ టీడీపీ మాజీ అధ్యక్షుడు కళా వెంకట్రావును ఖరారు చేశారు. ఆయన నియోజకవర్గం ఎచ్చెర్ల బీజేపీ ఖాతాలోకి వెళ్లడంతో చీపురుపల్లి ఖరారు చేశారు.మొదట్నుంచీ సీనియర్ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును.. చీపురుపల్లి నుంచి పోటీ చేయించాలని టీడీపీ హైకమాండ్ ప్రయత్నించింది. అయితే.. భీమిలి నుంచే పోటీ చేస్తానని గంటా.. లేదు చీపురుపల్లి నుంచే పోటీచేయాలని చంద్రబాబు ఇలా సుమారు రెండు వారాలు పాటు పెద్ద ఎత్తునే చర్చలు జరిగాయి. దీంతో అభ్యర్థుల ప్రకటన పెండింగ్ పడుతూ వచ్చింది. అయితే.. చివరికి గంటా అనుకున్న, కోరుకున్న నియోజకవర్గం భీమిలీని చంద్రబాబు కేటాయించారు. ఇక గంటా కోసం అనుకున్న చీపురుపల్లి నుంచి కళా వెంకట్రావును అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. ఇక ఉమ్మడి కడప జిల్లాలో కీలక నియోజ కవర్గమైన రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలోనూ పెద్ద తతంగమే జరిగింది. చివరికి సుగవాసి సుబ్రమణ్యంను ఈ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపుతోంది టీడీపీ అధిష్టానం. కాస్త ఆలస్యమైనా అభ్యర్థుల విషయంలో మాత్రం టీడీపీ ఆచాతూచి అడుగులు వేసింది.

# ఎన్టీఆర్‌కు వెన్నుపోటును మరచిపోగలమా !

**- ఏనాడూ క్షమాపణలు కోరని చంద్రబాబు**

**- వైకాపా నేతలు పదేపదే ఎద్దేవా**

**ఆంధ్ర ప్రగతి/విజయవాడ,మార్చి 29:** తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతొ ప్రాంతీయ పార్టీని పెట్టిన ఎన్టీఆర్ అదే పార్టీలో తన సొంత అల్లుడు చంద్రబాబు చేతిలోనే ఘోర పరాభవానికి గురయ్యారు. ఇది కళ్లముందున్న చరిత్ర. అదే ఎన్టీఆర్ జపం చేస్తూ ఇప్పుడు బాబు ఊరేగుతున్నారు. ఈ విషయాలను సరిగ్గా ఎన్నికల సమయంలో అధికార వైకాపా పదేపదే ప్రస్తావించి బాబును దెబ్బకొట్టే ప్రయత్నాలు చేస్తోంది. పార్టీ ఆవిర్భావ సంబరాలు జరుపుకుంటున్న వేళ ప్రధానంగా ఎన్టీర్ పదవీచ్యుతి గురించి చర్చించాలి. ఎన్టీఆర్‌ను గద్దెదించి అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు నాటి చీకటి రోజుల గురించి చర్చించాలి. లక్ష్మీపార్వతిని అడ్డం పెట్టుకుని ..ఆమెను బూచిగా చూపి ఎన్టీఆర్‌కు బాబు వెన్నుపోటు పొడిచారు. నేటికీ ఈ ఘటనపై ఏనాడు కూడా చంద్రబాబు కానీ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు కానీ క్షమాపణలు కోరలేదు. తెలుగుదేశం పార్టీని, సిఎం పదవిని వెన్నుపోటుతో లాక్కున్న చంద్రబాబు ఏనాటికీ క్షంతవ్యుడు కాదని కొడాలి నాని లాంటి వారు నిత్యం విమర్శిస్తూనే ఉన్నారు. ఎన్టీఆర్ పదవీచ్యుతుడు కాకుండా ఉండివుంటే ఆయన ప్రధాని పదవిని అధిష్టించేవారని కొందరి అభిప్రాయం. ఇకపోతే ఎన్టీఆర్ బొమ్మకు దండలు వేయడం మాత్రం చంద్రబాబు బాగా అలవాటు చేసుకున్నారు. రెండెకరాల ఆసామి అయిన చంద్రాబాబు రాజకీయాల్లో వేలకోట్లు ఎలా సంపాదిం చాడో చర్చించాలి. కాంగ్రెస్ హయాంలో ఇందిర ప్రధానిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే అదే కాంగ్రెస్‌తో చంద్రబాబు తన రాజకీయ ప్రాపకం కోసం జట్టుకట్టాడు. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీ పెద్దల పాదాల కింద పడి నలుగుతున్న రోజుల్లో... మాటిమాటికి ముఖ్య మంత్రులను మారుస్తూ, వారిని అవహేళన చేస్తూ, కీలుబొమ్మలుగా ఆడిస్తున్న రోజుల్లో... తెలుగు వారంటే మద్రాసీలుగా పరిగణిస్తున్న రోజుల్లో.. తెలుగువారి ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. కాంగ్రెస్ పాలనపై ఎన్టీఆర్ దండయాత్రచేశారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో పార్టీని అధికారం లోకి తీసుకుని వచ్చి సంచలనం సృష్టించారు. తెలుగు ప్రజల పౌరుష ప్రతాపాలకు పదును పెట్టగల కార్యశూరుడి ఎన్టీఆర్ ఆవిర్భవించారు. అద్భుతమైన పాలన అందించారు. కానీ నమ్మి నెత్తిన పెట్టుకున్న సొంత అల్లుడు చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు కలసి వెన్నుపోటు పొడిచారు. నాటి గవర్నర్ కృష్ణకాంత్‌ను అడ్డంపెట్టుకుని అధికారాన్ని చంద్రబాబు చెర పట్టారు. ఈ క్రమంలో చంద్రబాబు క్యారెక్టర్‌పై టిడిపి కార్యకర్తలు చర్చించాలి. ఓట్లేసి గెలిపించిన నేతను పదవీచ్యుతుడిని చేశారు. సొంత మామ అన్న కనీస గౌరవం లేకుండా పదవికోసం అక్రమ రాజకీయాలకు, వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు పాల్పడిన తీరుపై తెలుగుజాతి మండిపడుతోంది. చంద్రబాబు ఆ తరవాత ఎప్పుడూ సొంతంగా ఏనాడూ గెలవలేదు. వాజ్‌పేయ్ హవాలో,మోడీ హవాలో మాత్రమే గెలిచిన సందర్భం గమనించాలి. ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తే బాబు దానికి తూట్లు పొడిచే మద్యానికి బార్లాగా గేట్లు తెరిచారు. ఇవాళ మద్యపాన నిషేధం గురించి జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న టిడిపి లేదా చంద్రబాబు.. ఆనాడు ఉమ్మడి ఎపిలో మద్యపాన నిషేధాన్ని ఎందుకు ఎత్తివేశారో చెప్పాలి. ప్రజలు దీనిని నిలదీయాలి. నిజానికి ఓ సమున్నత లక్ష్యంతో ఎన్టీఆర్ మద్యపాన నిషేధాన్ని తీసుకుని వచ్చారు. ఎన్టీఆర్ నుంచి అధికారన్ని లాక్కున్న చంద్రబాబు అలా ఎన్టీఆర్ పథకాలకు తూట్లు పొడిచారు. కిలో రెండు రూపాయల బియ్యాన్ని ఐదు రూపాయలకు పెంచారు. జనతా వస్త్రాలను పక్కన పెట్టారు. పేదలను విస్మరించి పెద్దలతో జతకట్టారు. ఇన్ని రకాలుగా టిడిపిని భ్రష్టు పట్టించిన చంద్రబాబు ఇవాళ ఎన్టీఆర్‌ను తలచుకుంటూ.. ఆయనకు నివాళి అర్పించినంద మాత్రాన పాపాలు కడిగేసుకున్నట్లు కాదు. 1982 మార్చి 29న ఎన్టీఆర్ పార్టీ ప్రకటించిన సందర్భం ఓ ఉద్విగ్నమె_నది. ఆరోజు హైదరాబాద్, సాయకాలం పూట న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్.. ఎన్టీఆర్ అభిమానులతో ఆ ప్రాంగణం సందడిగా ఉంది. తెలుగువారి తెరవేలుపు నందమూరి తారకరామారావు పార్టీ ప్రకటన చేస్తారని తెలియడంతో యువత కూడా పెద్ద ఎత్తున వచ్చింది. ప్రాంగణం జనంతో నిండిపోయింది. అప్పుడే ఎన్టీఆర్ రావడంతో కోలాహలం మొదలయ్యింది.. రాజకీయ ప్రవేశం గురించి చెప్పిన ఎన్టీఆర్ పార్టీ పేరు కూడా అక్కడే ప్రకటించారు. ఓ అరగంట పాటు ప్రసంగించారు. పార్టీ పేరు తెలుగుదేశం అని అనగానే కేరింతలు, చప్పట్లతో ఆ ప్రాంగణం మారుమోగింది. అలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ప్రాంతీయపార్టీల చరిత్ర లోనే ఓ కొత్త శకానికి నాంది పలికింది. ఆనాడు పార్టీ ప్రకటించిన సందర్భంలో ఈనాటి చంద్రబాబు లేడు. ఆయన కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఉన్నాడు. ఎన్టీఆర్ పై పోటీచేసి ఓడిస్తానని ప్రకటించాడు. అలా ప్రకటించి ఎన్నికల్లో ఓడిపోయాడు. తరవాత అల్లుడు అన్న ట్యాగ్‌తో పార్టీలో చేరి ఎన్టీఆర్‌నే మింగిన ఘనుడు చంద్రబాబు. దీనిని చరిత్ర కాదనలేని సత్యం. అలా పార్టీని ప్రకటించిన ఎన్టీఆర్ చైతన్య రథం సిద్ధం చేసుకుని.. కుమారుడు హరికృష్ణ సారథిగా ముందుకి కదిలారు. తెలుగుదేశం పిలుస్తోంది..రా..కదలిరా అనే నినాదం ఊరూరా మార్మోగింది. ప్రజల అభిమానానికి దాసోహమంటూ అడుగడుగునా ఆయనకు జననీరాజ నాలు పలికారు. రాష్ట్రచరిత్రలో అలాంటి చైతన్య యాత్ర మరొకటి లేదనిపిస్తుంది. దశాబ్దాల చరిత్ర ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీని.. కొన్ని నెలల వయసున్న పసికందు లాంటి పార్టీ చిత్తు చేసి ఓడించడం చరిత్ర లోనే అపూర్వం. ఆ ఘనత ఎన్టీఆర్‌కే దక్కింది. ఎన్టీఆర్ ప్రచార ప్రభంజనం కాంగ్రెస్ అధికార మదాన్ని మట్టికరిపించింది.

## చదరంగం పోటీలలో శ్రీ సంకల్ప ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 29:** నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ శ్రీ సంకల్ప ఒలంపియాడ్ స్కూల్లో ఈనెల 28న జరిగినటువంటి నంద్యాల జిల్లా స్థాయి చదరంగం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఏప్రిల్ 25 తేదీ నుండి 30 వరకు విజయవాడలో జరిగే అంతర్జాతీయ ఫిడే రేటింగ్ పోటీలకు మొదటి ఐదు స్థానాలు సాధించిన క్రీడాకారులను ఎంపిక చేశారని శ్రీ సంకల్ప స్కూల్ ఛైర్మెన్ సుధాకర్,జిల్లా చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. జి. రవి క్రిష్ణ, కార్యదర్శి ,రామ సుబ్బారెడ్డిలు తెలిపారు. హర్షవర్ధన్ ఆచారి, ఆదనాన్ అమీన్ , షాలీం మణికుమార్, జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో అత్యున్నత ప్రతిపను సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారని నంద్యాల జిల్లా చదరంగం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆంధ్ర ప్రగతి/మహానంది, మార్చి 29:** మహానందిలోని తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల టిడిపి కార్యాలయంలో అధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్‌కట్ చేసి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన, తెలుగుదేశం పార్టీ 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు సంక్షేమ కార్యక్రమాలు, బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీని కొనియాడారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీకి కృషిచేయాలని రాబోయే ఎన్నికల్లో 2024 భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, పాణ్యం ప్రసాద్, శ్రీనివాసులు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో సెంట్రల్ జనరల్ మేనేజర్ ఎన్‌పిసిఐ గిరిధర్ పూజలు

**ఆంధ్ర ప్రగతి/మహానంది, మార్చి 29:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని సెంట్రల్ జనరల్ మేనేజర్ ఎన్‌పిసిఐ గిరిధర్ దంపతులు శుక్రవారం రాత్రి పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ బత్తుల నాగభూషణం సత్కరించగా వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది డిప్యూటీ తహాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఆర్ ఐ సురేంద్ర నాథ్ రెడ్డి ఉన్నారు.

